క్లుప్తంగా

నేటి నుంచి రంగనాథస్వామి తిరు కల్యాణోత్సవాలు



శ్రీదేవి భూదేవి సమేత రంగనాథస్వామి

బొమ్మనహాళ్: మండలంలోని శ్రీరంగాపురం రంగనాథస్వామి తిరు కల్యాణోత్సవాలు శనివారం నుంచి ప్రారంభిస్తామని ఈఓ ఈశ్వర్ రెడ్డి శుక్రవారం తెలిపారు. ఏటాలాగే శనివారం తెల్లవారుజాము నుంచి సుప్రభాత సేవ, గణపతి పుణ్యానాంది, నవగ్రహారాధన, సాయంత్రం 3 గంటలకు గణపతి హోమాలు, పూర్ణాహుతి, అన్నసంతర్పణ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఆదివారం తెల్లవారుజామున 4.00 గంటలకు శ్రీదేవి, భూదేవి సమేత రంగనాథస్వామి కల్యాణోత్సవం ఉంటుందన్నారు. అనంతరం స్వామి తిరు కల్యాణోత్సవ విగ్రహాలతో కూడిన ఊరేగింపు కొనసాగుతుందని ఈఓ తెలిపారు.

సీసీ రోడ్ల నిర్మాణానికి నేడు భూమి పూజ

రాయదుర్గంటౌన్: 'గడప గడపకూ మన ప్రభుత్వం' కింద మంజూరైన నిధులతో పట్టణంలోని 15వ వార్డు గ్యాస్ గోడౌన్, 18వ వార్డు అజాద్ ఉర్దూ స్కూల్ వద్ద సీసీ రోడ్ల నిర్మాణానికి భూమి పూజ నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ దివాకర్‌రెడ్డి తెలిపారు. శనివారం ఉదయం 8 గంటలకు జరిగే కార్యక్రమానికి ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప హాజరవుతారన్నారు. కౌన్సిల్ సభ్యులు హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

రీ సర్వేతో రైతులకు ప్రయోజనం

వజ్రకరూరు: భూసమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రభుత్వం అమలు చేస్తున్న రీ సర్వేతో రైతులకు బహుళ ప్రయోజనాలున్నాయని మండల సర్వేయర్ ప్రసాద్, రీ సర్వే డిప్యూటీ తహసీల్దార్ కేశవరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని పందికుంట, రాగులపాడు తదితర గ్రామాల్లో జగనన్న శాశ్వత భూ హక్కు–భూ రక్ష పథకంపై రైతులకు అవగాహన సదస్సులు ఏర్పాటు చేశారు . వారు మాట్లా డుతూ రైతులకు మేలు చేయడానికి సీఎం వైఎస్ జ గన్‌మోహన్‌రెడ్డి రీ సర్వే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. రీ సర్వేకు రై తులు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి అంజి, వీఆర్వో శ్రీధర్, సచివాలయ సర్వేయర్లు, సచివాలయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలను అరికట్టాలి

బొమ్మనహాళ్: బాల్య వివాహాలను అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని తహసీల్దార్ ఈశ్వరయ్యశెట్టి, ఐసీడీఎస్ సీడీపీఓ లక్ష్మిప్రసన్న కోరారు. శుక్రవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సచివాలయ ఉద్యోగులు, వీఆర్ఓలతో సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో బాల్య వివాహాల సమాచారాన్ని పోలీసులు, ఉన్నతాధికారులకు తెలియజేయాలన్నారు. మండలంలోని శ్రీరంగాపురం గ్రామంలో బాల్య వివాహంపై వచ్చిన ఫిర్యాదు మేరకు వారి కుటుంబసభ్యులకు అవగాహన కల్పించడంతో పాటు బైండోవర్ కేసు నమోదు చేశామన్నారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

మహిళా సాధికారతే లక్ష్యంగా శిక్షణ



మాట్లాడుతున్న జిల్లా చేనేత జౌళిశాఖ డీఓ బసవరాజు

రాయదుర్గంటౌన్: మహిళా సాధికారతే లక్ష్యంగా చేనేత జౌళిశాఖ ఆధ్వర్యంలో మహిళలకు టెక్స్‌టైల్స్ రంగంలో నైపుణ్య శిక్షణ కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు ఆ శాఖ డీఓ బసవరాజు అన్నారు. పట్టణంలోని పాత మీసేవా సెంటర్‌లోని సచివాలయం, శాంతినగర్‌లోని సచివాలయంలో అన్ని సచివాలయ కార్యదర్శులతో శుక్రవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. జౌళిశాఖ ఆధ్వర్యంలో ఈ నెల 8 నుంచి 45 రోజుల పాటు టెక్స్‌టైల్స్‌లో మహిళలకు టెక్స్‌టైల్స్ రంగంలో వృత్తి నైపుణ్య శిక్షణ తరగతులు ఉంటాయన్నారు. 18–45 ఏళ్ల వయస్సు గల నిరుద్యోగ మహిళలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా చూడాలని సూచించారు. రాయదుర్గం మండలం 74 ఉడేగోళం గ్రామంలోని అపెరల్‌పార్కులో శిక్షణ కార్యక్రమం జరుగుతుందన్నారు. 45 రోజుల పాటు జరిగే శిక్షణలో భోజన వసతితో పాటు ప్రయాణచార్జీలు సైతం చెల్లిస్తామన్నారు. కార్యక్రమంలో చేనేత జౌళిశాఖ ఏడీఓ మురళి తదితరులు పాల్గొన్నారు.

శుభకార్యం

కళ్యాణదుర్గం: పట్టణంలోని శ్రీనివాస కల్యాణ మండపంలో శుక్రవారం యర్రంపల్లి జయరామ చౌదరి కుమార్తె కుసుమ, శ్రీకాంత్ వివాహాని మంత్రి కేవీ ఉషశ్రీచరణ్ హాజరయ్యారు. వధూవరులకు అక్షింతలు వేసి ఆశీర్వదించారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్‌పర్సన్ బిక్కి నాగలక్ష్మి, ఎంపీపీ మారుతమ్మ, వైస్ ఎంపీపీ రామచంద్ర పాల్గొన్నారు.

పేదరికం లేని సమాజమే సీఎం లక్ష్యం



కుందుర్పి: సంక్షేమ పథకాలను వివరిస్తున్న మంత్రి ఉషశ్రీచరణ్



కూడేరు: సంక్షేమ బుక్‌లెట్ అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర రెడ్డి



కణేకల్లు: సంక్షేమ బుక్‌లెట్ అందజేస్తున్న విప్ కాపు రామచంద్రారెడ్డి

- 'గడప గడప'లో మంత్రి ఉషశ్రీచరణ్, మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి

కళ్యాణదుర్గం రూరల్: పేదరికంలేని సమాజాన్ని నిర్మించడమే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని రాష్ట్ర స్త్రీశిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషశ్రీచరణ్ అన్నారు. మండలంలోని ముద్దినాయనపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని కాపర్లపల్లి, వెంకటంపల్లి గ్రామాల్లో శుక్రవారం మంత్రి గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. మంత్రి ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందజేశారు. ఆమె మాట్లాడుతూ పేదల అభ్యున్నతి కోసం జగనన్న అహర్నిశలూ పాటుపడుతున్నారన్నారు. ఇంటివద్దకే పాలన తీసుకువచ్చి నేరుగా లబ్ధిదారులకు పథకాలు అందజేస్తున్నారన్నారు. గతంలో ఏ ప్రభుత్వం ఇలాంటి పాలన సాగించలేదన్నారు. ఇంత మేలు చేస్తున్న సీఎం జగనన్నకు అందరూ అండగా నిలబడి మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవాలని మంత్రి కోరారు. కార్యక్రమంలో సర్పంచులు చంద్రానాయక్, సీతమ్మ, శేఖర్, జెడ్పీటీసీ సభ్యుడు బొమ్మన్న, ఎంపీటీసీ పక్కీరమ్మ, నాయకులు నగేష్‌నాయక్, శివలింగారెడ్డి, భాస్కర్‌రెడ్డి, జయరామిరెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, వీరాంజనేయులు, అంజన్‌రెడ్డి, గంగన్న, డీలర్ వెంకటరమణ నరేంద్రరెడ్డి, మోహన్‌రెడ్డి, నాగరాజు, వేణుగోపాల్, అధికారులు పాల్గొన్నారు.

కుందుర్పి: ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతో రాష్ట్రంలో ప్రతి ఇంటా సిరుల పంట పండిందని మంత్రి ఉషశ్రీచరణ్ అన్నారు. శుక్రవారం కుందుర్పిలో మండల కన్వీనర్ సత్యనారాయణశాస్త్రి, సర్పంచ్ మారుతేశ్వరితో కలసి మంత్రి గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. మంత్రి మాట్లాడుతూ రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలంటే మరోసారి జగనన్నను సీఎం చేసుకునేందుకు సమన్వయంతో కృషి చేద్దామన్నారు కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు రాధాస్వామి, వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ పాలాక్షి, వైస్ ఎంపీపీ శ్రీలక్ష్మి, ఎంపీటీసీ సభ్యురాలు గంగమ్మ, వార్డు సభ్యుడు మంజునాథ్, జెడ్పీ మాజీ సభ్యుడు రాజగోపాల్, సర్పంచులు అతావుల్లా, జగన్, బొమ్మయ్య, విజయ్, గంగాధర నాయకులు లక్ష్మణమూర్తి, రామూర్తి, మర్చంట్ గోపాల్, గంగన్న, హనుమంతరాయుడు, నరేష్, బాలరాజు, అప్పాజిపాళ్యం రఘు,రాజు పాల్గొన్నారు.

2024లో ఉరవకొండలో వైఎస్సార్‌సీపీ విజయం ఖాయం

కూడేరు: వైఎస్సార్‌సీపీకి నియోజకవర్గంలో ప్రజాదరణ రోజురోజుకూ పెరిగిపోతోంది. 2024లో ఉరవకొండ నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ విజయాన్ని ఎవరూ ఆపలేరని మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వరరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని కడదరకుంటలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఆయన గడప గడపకూ వెళ్లగా ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. సంక్షేమ పథకాలతో తమకు లబ్ధి చాలా అందిందని ఆనందం వ్యక్తం చేశారు. వైఎస్సార్‌సీపీది ప్రజా ప్రభుత్వమని, మీ సమస్యలు తెలుసుకుని పరిష్కరించేందుకే మీ ముందుకు వచ్చానని విశ్వేశ్వరరెడ్డి తెలిపారు .పలువురు పలు సమస్యలు తీసుకురాగా వెంటనే ఆయన సంబంధిత అధికారులకు చెప్పి పరిష్కరించాలని ఆదేశించారు. సీఎం జగన్‌కు మద్దతుగా నిలవాలని ఆయన ప్రజలను కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ నారాయణరెడ్డి, వైస్ ఎంపీపీలు సుబ్బమ్మ, దేవా, కో ఆప్షన్ సభ్యుడు సర్దార్, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, వైఎస్సార్ సీపీ నేతలు తుప్పటి హరీష్, రామచంద్ర, ఎర్రిస్వామి, రాఘవ, నగేష్ , మర్రిస్వామి, శిద్దయ్య, వెంకటేష్, బైరెడ్డి రామచంద్రారెడ్డి, దేవేంద్ర, తోపుదుర్తి రామాంజనేయులు, మదన్‌మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పేద ప్రజల సంక్షేమమే ధ్యేయం: ప్రభుత్వ విప్

కణేకల్లు: పేద ప్రజల సంక్షేమమే ధ్యేయమని రాష్ట్ర ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి అన్నారు. మండలంలోని గెనిగెర, అంబాపురం గేట్‌లో శుక్రవారం 'గడప గడపకూ మన ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహించారు. జెడ్పీ మాజీ సభ్యుడు పాటిల్ నాగిరెడ్డి, నాయకులు గోపాల్, భాస్కర్‌రెడ్డి, గౌని రాజశేఖర్‌రెడ్డి, పర్వతరెడ్డితో కలిసి విప్ ప్రతి ఇంటికీ వెళ్లి సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందజేశారు. విప్ కాపుతోపాటు మండల స్థాయి నాయకులందరికీ స్థానిక నాయకుడు గోపాల్ శాలువా కప్పి పూలమాలలేసి సన్మానించాడు. అనంతరం విప్ మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలతోపాటు ఇవ్వని హామీలను కూడా అమలు చేస్తూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదర్శంగా నిలిచారన్నారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మరోమారు జగనన్నను సీఎంగా గెలిపించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. 2014లో చంద్రబాబు ఆచరణకు సాధ్యం కాని 600 హామీలిచ్చి అన్నివర్గాల ప్రజలను మోసం చేశారన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఆలేరి రాజగోపాల్‌రెడ్డి, పీఏసీఎస్ అధ్యక్షుడు పైనేటి తిమ్మప్పచౌదరి, జేఎంఎస్ కన్వీనర్ హనుమంతరావు, కణేకల్లు పట్టణ కన్వీనర్ టి.కేశవరెడ్డి, నాయకులు తిమ్మారెడ్డి, బసిరెడ్డి, చిన్నశర్మస్, సత్యనారాయణరెడ్డి, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.



ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్న విప్ కాపు

ఆర్టీసీ బస్సెక్కిన విప్

ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి ఆర్టీసీ బస్సులో ప్రయాణించారు. గెనిగెర, అంబాపురం గేట్‌లో కార్యక్రమం ముగిసిన తర్వాత దూరంగా ఉన్న మరో రెండు ఇళ్లకు వెళ్లేందుకు విప్ సిద్ధమయ్యారు. వాహనాలన్నీ ఎక్కడో దూరంగా ఉండటంతో కళ్యాణదుర్గం నుంచి బళ్లారికి వెళుతున్న ఆర్టీసీ బస్సును విప్ ఆపి బస్సెక్కారు. విప్ బస్ ఎక్కడంతో డ్రైవర్, కండక్టర్‌తోపాటు ప్రయాణీకులు ఆశ్చర్యానికి గురయ్యారు. విప్ కాసేపు ప్రయాణికులతో ముచ్చటించారు. స్టేజ్ రాగానే కాపు దిగేశారు. కార్యక్రమం ముగిసిన అనంతరం ప్రభుత్వ వాహనం రావడంతో విప్ వెనుదిరిగారు.

సీఎం జగన్‌కు అండగా ఉంటాం

> సీఎం జగనన్న ప్రభుత్వంలో మా కుటుంబానికి మేలు జరిగింది. వైఎస్సార్ చేయూత, ఆసరా, పింఛన్ కానుక, రైతు భరోసా, పంటల బీమా, సున్నా వడ్డీ లాంటి పథకాల ద్వారా మా కుటుంబానికి రూ.2.27 లక్షల లబ్ధి చేకూరింది. వచ్చే ఎన్నికల్లో సీఎంకు అండగా ఉంటాం
> –సత్యమ్మ, కాపర్లపల్లి, కళ్యాణదుర్గం



2024 ఎన్నికల్లో విజయమే లక్ష్యం



మాట్లాడుతున్న మంత్రి ఉషశ్రీచరణ్

కంబదూరు: 2024లో జరిగే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయమే లక్ష్యంగా సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు సమష్టిగా పని చేయాలని రాష్ట్ర స్త్రీ,శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషశ్రీచరణ్ సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఐ.సుధీర్ వ్యవసాయ క్షేత్రంలో మండలంలోని సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, వలంటీర్ల విస్తృతస్థాయి సమావేశం సచివాలయాల మండల కన్వీనర్ సాకే గంగాధర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. మంత్రి మాట్లాడుతూ ఇప్పటి నుంచే ఎన్నికలకు సిద్ధమయ్యేందుకు,పార్టీని పటిష్టం చేసేందుకు సచివాలయ కన్వీనర్లు, గృహసారథుల వ్యవస్థను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రూపొందించారన్నారు. ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయిలో ప్రతి గడపకూ చేరేలా చూడాల్సిన బాధ్యత గృహ సారథులపై ఉందన్నారు. యువగళం పేరుతో లోకేష్ చేపట్టిన పాదయాత్ర తుస్‌మనిందని ఎద్దేవా చేశారు. భూ అక్రమాలకు పాల్పడినట్లు నిరాధార ఆరోపణలు చేసి తన పరువు, ప్రతిష్టకు భంగం కలిగించిన ఏబీఎన్, ఈనాడు, టీవీ–5, ఉన్నంపై కోర్టులో రూ.కోటి పరువు నష్ట దావా వేశానన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర జానపద, సృజనాత్మక అకాడమీ డైరెక్టర్ బాబురెడ్డి, బీసీ, రైతు విభాగాల జిల్లా ప్రధాన కార్యదర్శులు గోవింద్, నీలి శంకరప్ప, మండల కన్వీనర్ బాలరాజు, వైస్ ఎంపీపీ బీమేష్, తిమ్మరెడ్డి, కౌన్సిలర్ ఐ.సుధీర్, "బొట్టవానిపల్లి ఆంజి,ఎ సర్పంచ్‌లు సాకే తిమ్మప్ప, బాపూజీ, లక్ష్మీదేవమ్మ, నాయకులు కదిరిదేవరపల్లి హనుమంతరాయుడు, ఫయాజ్, దాదు, గండికోట హనుమంతరాయుడు, వడ్డే వెంకటప్ప, రామస్వామి, విల్సన్, రాజు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

ఖాతాదారుల శ్రేయస్సే ఏడీసీసీ బ్యాంకు లక్ష్యం

రాయదుర్గం/కళ్యాణదుర్గం/ఉరవకొండ/వజ్రకరూరు: ఖాతాదారుల శ్రేయస్సే లక్ష్యంగా ఏడీసీసీ బ్యాంకు సేవలు కొనసాగిస్తున్నామని బ్రాంచి మేనేజర్ పణిభూషన్ అన్నారు. శుక్రవారం రాయదుర్గం పట్టణంలోని ఏడీసీసీ బ్యాంకు 105 వ వార్షికోత్సవం సందర్భంగా ఖాతాదారుల సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ సుందరరాజారావు, సీఈఓలు రమణారెడ్డి, శ్రీనివాసులు, కుమార్, బాష, పీఏసీఎస్ అధ్యక్షులు, బ్యాంకు, సొసైటీల సిబ్బంది పాల్గొన్నారు. అలాగే కళ్యాణదుర్గంలోని ఏడీసీసీ బ్యాంకులో వార్షికోత్సవం నిర్వహించారు. కేంద్ర సహకార బ్యాంకు డైరెక్టర్ రామాంజనేయులు, ఏడీసీసీ బ్యాంకు మేనేజర్ హనుమంతరాయుడు, సూపర్‌వైజర్ పవన్ కుమార్,, బండమీదపల్లి, ఆవులన్న సహకార సంఘాల అధ్యక్షులు వన్నూర్ రెడ్డి, శ్రీనివాసులు సిబ్బంది పాల్గొన్నారు. ఉరవకొండ ఏడీసీసీ బ్యాంక్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఉరవకొండ, ఆమిద్యాల, కొట్టాలపల్లి పీఏసీఎస్ చైర్మన్లు తేజోనాథ్, వడ్ల షెక్షావలి, శ్రీరాములు, నరేందర్‌రెడ్డి, ఏడీసీసీ బ్యాంక్ మేనేజర్ మల్లికార్జునుడు, అసిస్టెంట్ మేనేజర్ శ్యామల గౌరి, సూపర్‌వైజర్ గురు, ఉరవకొండ, వజ్రకరూర్, విడపనకల్లు, కొట్టాలపల్లి బ్యాంక్ సీఈఓలు గౌస్, రాఘవేంద్ర, ఆదినారాయణ, ఎర్రిస్వామి పాల్గొన్నారు. వజ్రకరూరు ఏడీసీసీ బ్యాంకులో నిర్వహించిన సమావేశంలో వజ్రకరూరు పీఏసీఎస్ డైరెక్టర్ పి.రాచన్నగౌడ్, బ్యాంకు మేనేజర్ గురురాఘవేంద్ర, సీఈఓ సురేష్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో ధ్వజారోహణ



ధ్వజారోహణ చేస్తున్న వేదపండితులు

రాయదుర్గం రూరల్: మండలంలోని మల్లాపురం పంచాయతీ పరిధిలో వెలసిన లక్ష్మీనవనరసింహాస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం ధ్వజారోహణ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ కమిటీ గౌరవాధ్యక్షుడు శ్రీరామమూర్తి స్వామిజీ, అర్చకుడు సుబ్రమణ్యం ఆధ్వర్యంలో వేద పండితులు హరిప్రసాద్, భరద్వాజ్ స్వామికి ఉదయం సుప్రభాతసేవ, పంచామృతాభిషేకం, నైవేద్య పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయం ఎదుట ధ్వజారోహణ పూజలు చేపట్టారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు బీఎన్ తిప్పేస్వామి, ఉపాధ్యక్షుడు ధర్మన్న, కార్యదర్శి గురురాఘవేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

భక్తితోనే జ్ఞానం



కార్యక్రమంలో పాల్గొన్న పీఠాధిపతులు

వజ్రకరూరు: భక్తితోనే జ్ఞానం లభిస్తుందని గురుదేవా ఆశ్రమం పీఠాధిపతి ప్రణవానం దగిరి గురుస్వామి అన్నారు. మండలంలోని గూళ్యపాళ్యం గురు దేవా ఆశ్రమంలో నందీశ్వర విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం భాగంగా రెండవ రోజు శుక్రవారం ప్రత్యేక పూజలు, హోమాలు, ఉపన్యాసాలు నిర్వహించారు.ఈ సందర్భంగా వివిధ మఠాల పీఠాధిపతులు ప్రసగించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వేడుకలకు గ్రామస్తులతో పాటు వివిధ ప్రాంతాల నుంచి వేలాదిమంది భక్తులు తరలివచ్చి స్వామిని దర్శించుకున్నారు.

ఆర్థిక సాయం

కూడేరు: మండలంలోని పీఏబీఆర్ డ్యాం వద్ద సీపీడబ్ల్యూఎస్ స్కీంలో పనిచేస్తున్న నవీన్ కుమార్ తండ్రి శుక్రవారం మృతి చెందాడు. దీంతో ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ ఫాతిమా , సూపర్ వైజర్ మంజునాథ్ రెడ్డి తదితరులు నవీన్‌ను పరామర్శించి అంత్యక్రియలకు రూ.5,000 అందజేశారు.

సచివాలయ వ్యవస్థ దేశానికే ఆదర్శం



సచివాలయ భవనాన్ని ప్రారంభిస్తున్న మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర రెడ్డి

కూడేరు: సచివాలయ వ్యవస్థ, రైతు భరోసా కేంద్రాలతో ప్రజలు, రైతుల ముంగిటకే సేవలందిస్తూ దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి అన్నారు. కూడేరులో నూతనంగా నిర్మించి సచివాలయం–2, రైతు భరోసా కేంద్రాలను ఆయన శుక్రవారం ప్రారంభించారు. సర్పంచ్ లలితమ్మ ,ఆర్బీకే చైర్మన్ బొజ్జన్న, ఎంపీపీ నారాయణ రెడ్డి, వైస్ ఎంపీపీలు సుబ్బమ్మ, దేవా, సర్పంచులు,ఎంపీటీసీ సభ్యులు, ఏఓ నవత, పీఆర్ ఏఈ శ్రీనివాసులు, వైఎస్సార్ సీపీ నేతలు, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు పాల్గొన్నారు.

క్రీడాపోటీల్లో ప్రతిభ

గుమ్మఘట్ట: విశాఖపట్టణంలోని సింహాచలంలో గత నెల 29 నుంచి 31 వతేదీవరకూ జరిగిన రాష్ట్ర స్థాయి క్రీడాపోటీల్లో విద్యార్థులు ప్రతిభ కనబరిచి విజయం సాధించినట్లు మహాత్మాజ్యోతిరావ్‌పూలే గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీదేవి, పీఈటీ చంద్రకళ శుక్రవారం తెలిపారు. ఎస్‌జీఎఫ్ రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో చెస్‌లో ద్వితీయ బహుమతి భ్రమిత, డిస్కస్‌త్రోలో ద్వితీయ బహుమతి జయంతి, హైజంప్‌లో బి.పవిత్ర, వాలీబాల్ పోటీల్లో వై.శృతి, వీజీ పల్లవి విజయం సాధించినట్లు వారు తెలిపారు. అండర్ –17 విభాగం, సబ్ జూనియర్ విభాగం వాలీబాల్ పోటీల్లో గెలుపొందడంతో విద్యార్థులను అభినందించారు.

హుండీలో నగదు చోరీ

కూడేరు: మండల కేంద్రంలోని పెద్దమ్మ ఆలయంలో హుండీని గుర్తు తెలియని వ్యక్తులు గురువారం అర్ధరాత్రి ధ్వంసం చేసి నగదు చోరీ చేశారు. శుక్రవారం ఉదయాన్నే అమ్మవారి దర్శనానికి వెళ్లిన భక్తులు చోరీని గుర్తించారు. సుమారు రూ.10 వేల వరకూ నగదు ఉండవచ్చని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

ఆధార్ సీడింగ్ వందశాతం పూర్తి చేయాలి

బొమ్మనహాళ్: మండలంలోని బీఎల్ఓలు తమ పరిధిలోని ఓటరు జాబితాలకు ఆధార్ సీడింగ్ ప్రక్రియను వందశాతం పూర్తి చేయాలని తహసీల్దార్ ఈశ్వరయ్యశెట్టి సూచించారు. శుక్రవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ మహబూబ్‌పీరాతో కలసి మండలంలోని బూత్ లెవెల్ అధికారులతో సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు.

ఆర్‌బీకేలను సద్వినియోగం చేసుకోండి

రాయదుర్గం రూరల్: రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన రైతు భరోసా కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఏడీఏ లక్ష్మానాయక్ తెలిపారు. మండలంలోని పల్లేపల్లిలో ఏఓ మహేంద్ర అధ్యక్షతన శుక్రవారం నిర్వహించిన గ్రామీణ వ్యవసాయ సలహా మండలి సమావేశం, వైఎస్సార్ పొలంబడి కార్యక్రమంలో ఆయన పాల్గొని రైతులకు సూచనలు, సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో ఆర్బీకే సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

రథోత్సవం సమన్వయంతో పూర్తిచేద్దాం

కళ్యాణదుర్గం: పట్టణంలో ఈనెల 5న నిర్వహించే పట్టాభి రామస్వామి రథోత్సవాన్ని సమన్వయంతో పూర్తి చేద్దామని సీఐ తేజమూర్తి అన్నారు. స్థానిక పట్టణ సర్కిల్ కార్యాలయంలో శుక్రవారం మున్సిపల్ కమిషనర్ వెంకటేశులు, ట్రాన్స్‌కో ఏఈ సలీం, ఎండోమెంట్ ఈఓ ఈశ్వర్‌రెడ్డి, ఫైర్, హెల్త్ అధికారులు, వైఎస్సార్ సీపీ నాయకుడు వెంకటేష్‌తో కలసి సమీక్ష నిర్వహించారు. రథోత్సవం సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. రథోత్సవ సమయంలో అన్ని శాఖల అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు.

గో సంరక్షణ దళం ఏర్పాటుకు సహకరించాలి

రాయదుర్గంటౌన్: పట్టణంలో సంరక్షణ లేక తిరుగుతున్న గోవుల సంరక్షణ, చికిత్స, వాటికి శాశ్వత పరిష్కారం చూపేందుకు వీహెచ్‌పీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గో సంరక్షణ దళానికి ప్రతి ఒక్కరి సహకారం అవసరమని వీహెచ్‌పీ అధ్యక్షుడు రాజేష్ తెలిపారు. వీహెచ్‌పీ ప్రతినిధులు శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. యజమానులు పశువులను రోడ్లపై వదలకూడదని, మార్చి 1వ తేదీ అనంతరం ఎలాంటి హెచ్చరిక లేకుండా పశువులను గోశాలకు తరలిస్తామన్నారు. గోసంరక్షణ దళం ఏర్పాటు విషయమై సహకరించాలని మున్సిపల్, పోలీసులు, తహసీల్దార్, మున్సిపల్ చైర్‌పర్సన్ దృష్టికి తీసుకెళ్లి మద్దతు కోరతామన్నారు.

ఉపాధి పనుల తనిఖీ

రాయదుర్గం రూరల్: మండలంలోని వేపరాల గ్రామ పంచాయతీ పరిధిలోని ఆదిగానపల్లి రోడ్డు సమీపంలో చేపట్టిన ఉపాధి పనులను ఏపీడీ జయకుమార్ శుక్రవారం తనిఖీ చేశారు. వేపరాల చెరువులో నీరు లేని ప్రాంతాన్ని గుర్తించి అమృత్ సరోవర్ పనులు చేపట్టేలా పంచాయతీ తీర్మానంతో ప్రతిపాదనలు పంపాలని ఏపీఓ నీరజకు సూచించారు. కార్యక్రమంలో ఈసీ భారతి, ఏపీడీ అసిస్టెంట్ దేవరాజ్, ఫీల్డ్ అసిస్టెంట్ లక్ష్మణ్ణ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారం దిశగా సమావేశం



మాట్లాడుతున్న ఎంపీపీ లక్ష్మీదేవి

శెట్టూరు: మండలంలోని పలు సమస్యల పరిష్కారం దిశగా సాధారణ సర్వసభ్య సమావేశం జరిగింది. శుక్రవారం ఎంపీపీ లక్ష్మీదేవి అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి ఇన్‌చార్జ్ ఎంపీడీఓ గంగావతితోపాటు అన్ని శాఖల అధికారులతోపాటు, మండల ప్రాదేశిక సభ్యులు, సర్పంచ్‌లు హాజరై సమస్యలు చర్చించారు. ఐదుకల్లు, యాటకల్లు, అనుంపల్లి గ్రామాల్లో విద్యుత్ వైర్లు ప్రమాదకరంగా వేలాడుతున్నాయని వాటిని సరిచేయాలన్నారు. ఐదుకల్లు, కనుకూరు గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలని సభ్యులు కోరారు. తహసీల్దార్ ఫణికుమార్ మాట్లాడుతూ పౌర సరఫరా సేవలు, రీసర్వే సవ్యంగా సాగుతున్నాయన్నారు. డాక్టర్ వేణుకార్తీకేయ మాట్లాడుతూ ఇంటి వద్దకే వైద్యం ఒక విప్లవాత్మక నిర్ణయమన్నారు. జల జీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికీ తాగునీరు అందిస్తామని, అన్ని గ్రామాల్లో సచివాలయాలు, ఆర్బీకే కేంద్రాల భవనాలు నిర్మాణాలు త్వరలోనే పూర్తి చేస్తామని సంబంధిత అధికారులు తెలిపారు. కార్యక్రమంలో సచివాలయాల మండల కన్వీనర్ తీన్మార్ తిమ్మరాజు, ఐసీడీసీ సూపర్‌వైజర్ రాధమ్మ, ఏఓ సంధ్య, వైస్ ఎంపీపీలు వడ్డే లక్ష్మీదేవి, చెవుల కిష్టప్ప, సింగిల్‌విండో అధ్యక్షుడు ఎర్రిస్వామి, కోఆప్షన్ సభ్యుడు మన్సూర్, ఎంపీటీసీలు నాగవేణి, పవిత్ర, ప్రహ్లాద, సిద్దగంగమ్మ, లింగప్ప, సర్పంచ్‌లు విరుపాక్షి, నాగరాజు, ఈరన్న, విరుపాక్షి గౌడ్, కావేరి, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నేడు విస్తృతస్థాయి సమావేశం

కళ్యాణదుర్గం: స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో శనివారం మధ్యాహ్నం 2.30 గంటలకు పార్టీ సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, వలంటీర్లతో విస్తృతస్థాయి సమావేశం నిర్వహించనున్నట్లు మంత్రి క్యాంపు కార్యాలయ ప్రతినిధులు శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. సమావేశానికి మంత్రి కేవీ ఉషశ్రీచరణ్ హాజరవుతారన్నారు.

ఆంజనేయస్వామి రథోత్సవం రేపు

కుందుర్పి: మండలంలోని అప్పిలేపల్లి, మలయనూరు గ్రామాల్లో ఆదివారం ఆంజనేయస్వామి రథోత్సవం నిర్వహించనున్నట్లు సర్పంచులు గోవిందమ్మ, అతావుల్లా శుక్రవారం తెలిపారు. భక్తులు హాజరు కావాలని వారు కోరారు.

టైలరింగ్ శిక్షణకు దరఖాస్తు చేసుకోండి

కుందుర్పి: మహిళలకు స్వయం ఉపాధి కల్పించేందుకు అభయ ఫౌండేషన్, ఎస్‌కే చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న టైలరింగ్ ఉచిత శిక్షణకు దరఖాస్తు చేసుకోవాలని నిర్వాహకులు లెనిన్ బాబు,టీ రాజు కోరారు. 18–35 సంవత్సరాల మధ్య గల మహిళలు రేషన్ కార్డు, ఆధార్‌తో పాటు రెండు పాస్ ఫొటోలు, రూ.500 రిజిస్ట్రేషన్ ఫీజుతో ఈనెల 10 లోపు ఎస్‌కే మెమోరియల్ భవనంలో దరఖాస్తు చేసుకోవాలని వారు సూచించారు. వివరాల కోసం 6304659989 నంబర్‌ను సంప్రదించాలన్నారు.

సచివాలయ మండల కన్వీనర్‌గా భరత్‌రెడ్డి



విడపనకల్లు: మండల సచివాలయ కన్వీనర్‌గా హావళిగి భరత్‌రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించినందుకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి, మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డికి ఆయన శుక్రవారం ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.

తహసీల్దార్ బాధ్యతల స్వీకరణ

ఉరవకొండ: కణేకల్లు సీఎస్‌డీటీగా విధులు నిర్వహిస్తున్న షాబుద్దీన్ శుక్రవారం ఉరవకొండ ఇన్‌చార్జ్ తహసీల్దార్‌గా బాధ్యతలను స్వీకరించారు. ఆయన మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తామన్నారు. ఆయనకు డీటీ గురుమూర్తి, ఆర్ఐలు, వీఆర్ఓలు పుష్పగుచ్చాలు అందించి స్వాగతం పలికారు.

గడ్డి వాములకు నిప్పు

రాయదుర్గం రూరల్: మండలంలోని చదం గొల్లలదొడ్డి గ్రామంలో శుక్రవారం అర్ధరాత్రి 2 గంటల సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు గడ్డి వాములకు నిప్పుపెట్టడంతో కాలి బూడిదైనట్లు బాధితులు కన్నేపల్లి గొల్ల ఈరణ్ణ, పల్లేపల్లి పెద్ద ముత్తప్ప వాపోయారు. ఒకే దొడ్డిలో వేసిన మూడు వాములు కాలిపోవడంతో రూ.1.50 లక్షలు నష్టం వాటిల్లినట్లు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు ఆదుకోవాలని వారు కోరారు.